క్లుప్తంగా

ఆదిత్యున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు


ఎమ్మెల్సీకి జ్ఞాపిక అందజేస్తున్న ఈఓ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు కుటుంబసమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈవో వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు గౌరవ సాంప్రదాయ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్యక్రమంలో సూపరింటిండెంట్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానమార్గాన్ని చేరుకోవాలి


ప్రసంగిస్తున్న బి.కె.జ్యోతి

శ్రీకాకుళం కల్చరల్: పరమాత్ముడైన శివుడు నిరాకారుడని, జనన మరణాతీతుడని, ధర్మ స్థాపనార్థం ఈ భూమిపై అవతరించాడని, ఆయన దివ్య అవతరణకు గుర్తుగా శివరాత్రి జరుపుకుంటామని ఓంశాంతి నిర్వాహకురాలు బి.కె.జ్యోతి అన్నారు. సూక్ష్మరహస్యాలు తెలుసుకొని మానసికంగా ఆచరిమచడమే జ్ఞానమని, భక్తి తర్వాత చేరుకోవాల్సింది జ్ఞాన మార్గమేనని చెప్పారు. చిన్న మండలవీధిలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వద్ద శనివారం శివలింగ ప్రదర్శన ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పారు. శివలింగం ఎదుట కోర్కెలు చీటీలు వేయగా శివలింగంపై అభిషేకం జరిగినట్లు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. అదే విధంగా, కలెక్టర్ బంగ్లా రోడ్డులోని సాయి గిరిలో శివరాత్రి సందర్భంగా ఈశ్వరునికి అభిషేకార్చనలు జరిగాయి.

అర్ధనారీశ్వరునిగా విజయదుర్గ


విజయదుర్గ

శ్రీకాకుళం కల్చరల్: శివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రంలోని నానుబాలవీధిలో విజయ దుర్గా అమ్మవారిని అర్ధనారీశ్వరునిగా అలంకరించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజలు


పూజలందుకుంటున్న శనీశ్వరుడు

శ్రీకాకుళం కల్చరల్: శనిత్రయోదశి సందర్భంగా ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలో కొలువైన శనీశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవగ్రహ మండపాలలో శనిదేవునికి ప్రత్యేక పూజలు, నూనెతో అభిషేకాలు చేశారు.

ఘనంగా రామయ్యతండ్రి సంబరాలు

జి.సిగడాం: ఎందువ, మర్రివలస, పున్నాం, గెద్దకంచరాం గ్రామాల్లో శనివారం రాత్రి రామయ్యతండ్రి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సారధి గ్రామంలో దూబ గోపాలరావు, స్వర్ణలత దంపతుల సమక్షంలో రామయ్య తండ్రిని ఊరేగించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, మజ్జి మదన్‌మోహన్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న ధర్మాన ప్రీమియర్ లీగ్ సీజన్ నాలుగు క్రికెట్ టోర్నమెంట్ (డే అండ్ నైట్) ఉత్సాహంగా జరిగింది. మొత్తం 46 జట్లు పాల్గొనగా నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ పోటీలు ఆర్‌ఎస్‌ఏ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తుంది. శనివారం రాత్రి ఈ పోటీలను పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్ తిలకించారు.

హరహర మహాదేవ

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. శనివారం వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చి ముక్కంటిని దర్శించుకున్నారు. రుద్రహోమం, క్షీరాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, శివనామస్మరణలతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. – సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలోని ఉమాజఠలేశ్వరునికి అభిషేకాలు


శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలోని జీవేశ్వరునికి అభిషేకాలు


శ్రీకాకుళం కల్చరల్: కొన్నావీధిలో ప్రత్యేక అలంకరణలో భీమేశ్వరుడు


:శ్రీకాకుళం కల్చరల్: పెద్దమ్మతల్లి ఆలయం వద్ద శివలింగానికి పూజలు చేస్తున్న ఎంపీ పద్మావతి


శ్రీకాకుళం కల్చరల్: జీవేశ్వరాలయం వద్ద పూల శివలింగం


రణస్థలం: సంచాం కోనేటిలో కొలువైన గంగేశ్వరస్వామి


శ్రీకాకుళం కల్చరల్: పెద్దమ్మతల్లి ఆలయం వద్ద అన్నదానం


అరసవల్లి: మండలవీధిలో శివలింగ ప్రదర్శన


ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మినాయుడుపేట చంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు


శ్రీకాకుళం కల్చరల్: ఉమాజఠలేశ్వరాలయం వద్ద భజనలు


ఎచ్చెర్ల క్యాంపస్: చంద్రమౌళీశ్వర ఆలయంలో శివలింగానికి అభిషేకం


శ్రీకాకుళం కల్చరల్: శివాలయంలో కలెక్టర్ దంపతుల పూజలు


శ్రీకాకుళం కల్చరల్: గురజాతిపేట రాజరాజేశ్వరీపీఠంలో రాజరాజేశ్వరుడు


శ్రీకాకుళం కల్చరల్: సంతోషిమాత ఆలయంలో శివునికి అభిషేకాలు


జి.సిగడాం: పూజలు చేస్తున్న భక్తులు


ఎచ్చెర్ల క్యాంపస్: దేవీపీఠంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


ఎచ్చెర్ల: ధర్మవరంలో వల్లభుదాసు కోనేరు వద్ద విద్యుత్ కాంతుల్లో శివుడు


లావేరు: వెంకటాపురంలో శివాలయం వద్ద అన్నదానం


లావేరులో శివాలయంలో అబిషేక పూజలు చేస్తున్న భక్తులు


అరసవల్లి: సూర్యనారాయణ సన్నిధిలో మహా రుద్రాభిషేకం


శ్రీకాకుళం రూరల్: ఇప్పిలి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కిటకిటలాడిన కోటేశ్వరాలయం


క్యూలైన్‌లో భక్తుల రద్దీ


బారులు తీరిన భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం కోటేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. శివరాత్రి సందర్భంగా ఉదయం 3 గంటలకే ప్రథమార్చన సహిత పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తుల పేరిట అభిషేకాలు, అర్చనలు జరిగాయి. రాత్రి వరకు దర్శనాలు కొనసాగాయి. రాత్రి 10 గంటలకు రుత్వికులచే మహాన్యాస పూర్వక ఏకాదశవార మహారుద్రాభిషేకాలు, లక్ష బిళ్వార్చన , అమ్మవారికి కుంకుమార్చనలు జరిగాయి. స్వామివారిని టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ ఎమ్మెల్యే గుండలక్ష్మీదేవి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి తదితరులు దర్శించుకున్నారు. శ్రీకాకుళం చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం


మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

వి.పద్మావతి ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నటుకుల మోహన్, డాక్టర్ బాడాన దేవభూషణరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ ఎంహెచ్ స్కూల్ 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రుని కల్యాణోత్సవం


కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో మహాశివరాత్రి సందర్భంగా గోవిందమాంబ సమేత విరబ్రహ్మేంద్రస్వామికి కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాశీవిశ్వేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కడియం కనకాచారి, లక్ష్మీ, అండలూరి దామోదరరావు, దుర్గ, పి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌కే మొదటి ప్రాధాన్యత ఓటు


పైడిభీమవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. రణస్థలం మండలం పైడిభీమవరం, కోష్ట పంచాయతీల్లో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని సుధాకర్‌కు ఓటు వేయాలని కోరారు. వచ్చే నెల 13న ఎన్నికల్లో సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తొలుత పైడిభీమవరంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, పైడి శ్రీనివాసరావు, మైలపల్లి కామరాజు, ఆకల శ్రీనివాసరావు, మునకాల దుర్గారావు, అల్లంపల్లి భాషా, పిసిని హరిబాబు, నారాయణ అప్పారావు, పిప్పళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లావేరు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా వైఎస్సార్ సీపీ తరపున పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా మండల కో కన్వీనర్ మీసాల జగన్ కోరారు. చిన్నయ్యపేట పంచాయతీలో శనివారం ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాభవానీకి ప్రత్యేక పూజలు

లావేరు: కేశవరాయునిపాలెంలో నూతనంగా నిర్మించిన దుర్గాభవానీ అమ్మవారి ఆలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, నాయకులు మహంతి సత్యనారాయణ, నాయని మోహనరెడ్డి, యాగాటి ఆదినారాయణ, తదితరులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గంధం లక్ష్మీగిరి, ప్రసాదరావులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లిరెడ్డి, జోగా శ్రీనివాసరావు, అదపాక శ్రీరాములు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న నాయకులు

శివతత్వం తెలుసుకోవాలి

శ్రీకాకుళం కల్చరల్: ప్రతిఒక్కరూ శివతత్వం తెలుసుకుని జీవనం సాగించాలని సుందర సత్సంగం కన్వీనర్ ఎస్.సూరిబాబు అన్నారు. పట్టణంలోని డీసీసీబీ కాలనీలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం శివరాత్రి మహత్యం శివతత్వం, జాగరణ ఆవశ్యతను వివరిస్తూ ప్రవచనాలు చెప్పారు. శివలింగాన్ని ఏర్పాటు చేసి సామూహిక మన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రవచనాలు చెబుతున్న సూరిబాబు

భక్తిశ్రద్ధలతో తిరువీధి


ఆకట్టుకున్న బళ్లవేషాలు


చిన్నారుల కోలాట ప్రదర్శన

కలెక్టర్ కార్యాలయం రోడ్డులోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద శివజ్యోతి భక్త భజన మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. దక్షిణాది సన్నాయి మేళం, చిన్నారుల కోలాటం, కర్రసాము, బళ్ల వేషాలు, బాణసంచా వెలుగులతో కోలాహలంగా సాగింది. - శ్రీకాకుళం కల్చరల్


స్వామివారి ఊరేగింపు

సన్మార్గంలో నడిపించేదే భగవద్గీత


భగవద్గీత గ్రంథాలతో సమితి సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: మహా శివరాత్రి సందర్భంగా ఎచ్చెర్ల, చిలకపాలెం గ్రామాల్లో శనివారం త్రైత సిద్ధాంత, హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు. స్థానికులకు గ్రంథాలను పంపిణీ చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర రాసిన 100 గ్రంథాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్మార్గంలో నడిపించేదే భగవద్గీత అని చెప్పారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ ప్రతినిధులు శంకరరావు, సీపీఎస్ నాయుడు, సూరిబాబు పాల్గొన్నారు.